నారద వర్తమాన సమాచారం

ప్రధాని మోదీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో టాలీవడ్ హీరో అక్కినేని నాగార్జున కుటుంబం భేటీ అయ్యింది . కుటుంబ సమేతంగా ప్రధాని మోదీని కలిసేందుకు అక్కినేని నాగార్జున , అమల, చైతన్య , శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు . కాగా , హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు . ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు .

భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్ ' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు . అలాగే నాగ చైతన్య కూడా మోదీకి ధన్యవాదాలు తెలిపారు . దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ బుక్ లాంచ్ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని నాగార్జున కోరగా ఆవిష్కరించారు .

ప్రధాని మోదీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ | 1